భావ తరంగాలు

(ఏలలు, సుద్దులు, చిందులు,
బుర్రకథలు మొదలయినవి)

పున్నవ లక్ష్మీనారాయణ

చెన్నపురి:
ఆంధ్రపత్రికా ముద్రాలయమున
ముద్రితము.
౧౯౩౩

పిం వెల 0-1-0

భావతరంగాలు

౧

ఏల

(సంగదాసు అను పంచమనాయకుని హత్య జరిగినతరువాత ఉత్తర క్రియలు జరుగు సమయమున పాడబడిన చరమ గీతము.)

1. వుండా నిల్లా-వుండా నేలా-వుండా పొయ్యా-వుండా మయ్యా
   ఎంత లేకా-పోలా వెండేవు ఓగాంధ దేవా? ఎంత నుండా వను
   కుండేరు.

2. చేతా సంతే-నాలి లేదు కాలా సంతే-నాలి లేదు
   పిచ్చ సంతే-నాలి గాదురా ఓసంగాదేవా! దేవుడికే జాలి
   లేదురా. వుండ.

3. తిన బోతే-మెతుకే సున్నా కట్ట బోతే-గుడ్డే సున్నా
   తాగ బోతే-నీళ్ళే సున్నారా ఓలోకా సంగా! పెళ్ళి బోతే గాలే
   సున్నారా. వుండ.

4. ఇంటా వంటా-పంటాగబ్బా చుట్టు గుడిసె లన్ని మబ్బా
   బయట బోతే-నాకే సొబ్బారా ఓనిస్సంగా నీకు! సంగ రక్త-
   బిరుదా మబ్బారా. వుండ.

5. అసా మీాలా-చరణా కోలా పోలీసులా-పోషుణాలా
యింత కంటే-జైలు మేలేరా ఓసురు సింధా! మా జీవనమే మాకే
గోలారా. వుండం.

6. బాల్యమునా-పాలా ప్రాసా-పసుచుకుర్రా కైనా సొగసా
ముసలికైనా-బేడా కాసారా ఓవ్యాసంగా కాయా! ఈ బ్రతుకు
మీాదా-రోజా ధ్యాసారా. వుండా.

7. వెతలా మరణా-దిక్కే సారా పోలీసులా చేతా-చెపూర్కా
రాత్రి పగలూ-మాకే పహారారా ఓ సురు బాణా! దుఃఖములా-
నెడా దోయరా. వుండ.

8. మొక్క బోతే-నల్లే లేవు యెక్క బోతే-బల్లే లేవు
కుడువ ప్రాటూకూల్లే లేవూరా ఓజ్ఞానా సంగా! చదువ నైనా-బల్లే
లేవురా. వుండ.

9. బ్రాహ్మణూల-కెల్లా దూరం వైశ్య మణులా-కెల్లా జేరం
శూద్ర జనులా-కెల్లా సారంరా ఓముక్తి సంగా! నే మెందులకీ
భూమిా భారంరా. వుండా.

10. ఆరంజ్యోతి-అమ్మ గాదా వసిష్ఠుడూ-తండ్రే గాదా
పారాశరుడూ-బంధువే గాదా ఓశిష్టా సంగా! ఇంత కంటె
శిష్టూ లెవరూరా. వుండ.

11. పరా త్పరుడు అయ్యా గాగా-పరమేశ్వరి అమ్మగాగా
భేదమూలా-కెడా మేదిరా ఓ అజ్ఞానా పూరా! భేద వాదా-
మూలా, మేదిరా. వుండా.

౨

ఆవులకాపరులు

మోహాన – ఖండగతి – ఏక

కాపుబాలిక

1. కోస్తాన బోయేటి – కోరబోల్లావా
పర్గుసు పరుగున బోయె – పాల బోల్లావా
మేత దావిణి బడ్డ – మేలంపు టావా

మాచర్ల అడవులు – మనవి గావోయి
మరపు చొప్పున బోయి – మాట దెచ్చేరు.

ఆ వు

2. పాలాకు పచ్చలా – పరువంపు పడుచా
అద్దాల రవికలా – ముద్దులా పడుచా
తంగేటి పూవులా – ధరియించు పడుచా

మాచర్ల అడవులూ – మనవి కాక్కేమి ?
మలిదేవు పడ్డినా – మరలి వచ్చేమా.

బా ల కు డు

3. కోర కొమ్ముల తోటి – కొమరొప్పు బసవా
పులి మచ్చ వన్నెతో – పొలు పొందు బసవా
నీటి దాణిపిబడ్డ – నీలంపు బసవా

చంద్ర వంకా నీళ్ల – చాయబోకోయి
మాచర్ల మడుగులు – మరచి పోవోయి.

బ స వ డు

4. చిరి కోల బట్టిన - చిన్ని బాలుడా
పద్ది మాటల నొప్పు - ముద్దు బాలుడా
పిల్లనక్రో వ్రూదు - పిన్న బాలుడా
మాచర్ల అసవులు - మనవి గాకేని
బ్రహ్మన్న అడ్డితే - పారి వచ్చేవా.

3

బు ర్ర క థ

శంకరాభరణము - చతుశ్రగతి - ఏక

1. రామ రామ శ్రీరామా రామా - రామా రఘు రామ
తక్కెళ్ళ జగ్గని ధర్మ బోధలు-తలపున నిలుపండి
ఆది కాలమున అందరు జనులు-అన్న దమ్ములండి
నదులు వనంబులు నానా మృగములు-నాల్గు సంద్రములు
కొండలు వంకలు జలములు పొలములు-కుంటలు చెల యేళ్లు.
కాయలు పండ్లు పాడి పంటలు-ఘన మయినా యిండ్లు
అంతరువులా భేదము లేక-అందరి సొమ్మండి
కుడవా గట్టా వొకరికి బెట్టా-కొదవే లేదండి
నానీ భేదము లేక లోకము-నడుస్తు వుండేది
మనసు లోపలా చీకుచింతలు-మందుకైన లేవు
తొత్తుల దొరల భేదము లేని-తోడు బంటులండి
అందల మెక్కే మోసే భేదము-లసలే లేవండి
ధనికుల పేదల తార తమ్యములా-తలలు చూపలేదు

అరుదైన ఆకలి బాధ లప్పుడు-అంకురించ లేదు
ఘనమును గాల్చే దుష్టరోగాలు-దాపరించ లేదు
తిరిగెదు కొరకై ధనికుల సేవలు-దేవురించ లేదు
పూటకి సుద్దకు సద్ది కుంటులు-గోచు జెంప లేదు
నాపులు రేపులు మలమల మాడుడు-నాల కెంపలేదు
భాగ్యము లెక్కటి వస్తు లెక్కటి-పొందియుంప లేదు
కోరలు మస్తుగ సీడ భోగముల-దొర్లు నుంప లేదు
బాధలు పదవమే పరువు తక్కువను-భ్రాంతిలో పడ లేదు
రామ రామ శ్రీ రామా రామా-రామా రఘు రామా.

తొక్కుక్కె జగతి ధర్మ బోధలు-తలపుల నిలపండి
కృత యుగ మందలి ధర్మము లెల్ల-క్రిందు మీదు గాగ
నాశము తోటి కలియుగ మంత-పండి పోయె నండి
నాడు ధర్మములు లోక మంతట-పరిసి పోయె నండి
యెక్కడ చూచిన ఆర్భాటములె యెక్కడ ఘోషములె
యెక్కడ చూచిన పోట్లాలండి-యెక్కడ కలవరమె
సనాతనంబున జీవ యాత్రలు-సలుపుట దుర్ఘటము
లోక మందున చక్రవర్తియై-లోభు డేలు చుండు
లోకము లోని ద్రవ్య మంతయు-లోభుల పరమయ్యె
అంతా నాదే అంతా నాదే-అందరు జనులండి
అంతా మనదే యనెడు రోజులు-అంతరించె నండి
పరగెడు కాకులు యిండ్ల మీదుగా పార వేచు నండి
యెంగిలి చేయి కాకుల వైపు-విసరదు యిల్లాలు
నారాయణమ్మలు యిల్లె యంటు నడచురు యింటింట.
యెవరో కొందరు అరువు కొందురు-యెల్ల ద్రవ్యములను
కోటికి కొక్కరై వున్నారండి-కోటీశ్వరు లంటు

కుచేలు లందరు అయినా రండి-కోట్ల కొలది గాను
కోటీశ్వరుల కునిష్టి బిడ్డలు-కోట్లకు కర్తలట
మనుమతె గాదు మనంతరాలు-వారు సౌక్యా లంట
అరువు జెప్పితే అడ్డగ కూలి-పనికి పొతి కెంట
రామ రామ శ్రీరామా రామా-రామా రఘు రామా

౩. తక్కువ జగ్గని ధర్మ పన్నముల్-దలచి బ్రతుక రండి
ధనికులు బొర్రల నిమురు కొందురు-తలప రొకరి బాస
చేతుల వేళ్ళ పనులు ముట్టక-చెడి సోమరు లయిరి
కాలి మీదనే కాలు వేసుకొని-కాలం బుచ్చేరు
భాగ్య వంతులకు బీద లెల్లరు-బానిస లయినారు
పొద్దు గూకులు చాకిరి జేస్తురు-బొక్కెడు కూటికిగా
యెంత జేసినా తృప్తిలేదయా-యజమానుల కెల్ల
రోగం రాని నొప్పి రాని-నాగా దప్పదయా
కూలికి విలువ గలదని మీరు-సట్టు తెలుసు కొండి
కూలికి దగిన విలువ బుచ్చుకొనే-కూలికి మరి పొండి
నీళ్ళ కూలికి వొప్పు కొంటిరా-నెనరు జెరుపు కొంద్రు
పని వాండ్లందరు యేక మయితిరా-ప్రపంచమే మీది
ఐకమత్యమే అన్ని పనులకు-ఆధారము సుండి
శ్రేణులు గట్టి సమ్మెం గట్టితే-చెల్లును మీమాట
కొట్టా వద్దూ తిట్టా వద్దుకోర్కెలు నిడి వేరుక
అసహాయ యోగము తరుణము చూచి-అవలం బించండి
దానికి మిగిలిన మంత్ర తంత్రములు-ధరలో లేవండి
శంకలు దక్కి మీరలెల్లరు శపధము జేయండి

సమతా ధర్మం ప్రపంచ మందున స్థాపింతురు గాని
కృత యుగ ధర్మం లోక మంతటా కుదుటు బెట్ట గలరు
రామ రామ శ్రీరామా రామా-రామా రఘు రామా.

౮

దయ్యాలపాట లేక ప్రళయ గీతము

(సుద్దులు)

వరాళి - ఖండగతి

1. ఓ భైరవి దేవి-ఓ భద్ర కాళి
భేతాళ కాటిగా-పెద పోతు రాజ
పుర్రె దండల నొప్పె-భువ నైక మాత
శింబోతు చౌడమ్మ-చెండి శివసత్తి
కంఠాలు నులుపేటి-కంబాలనాగి
మారెమ్మ అంకమ్మ-మద్దిరాలమ్మ
రండొఱ్ఱ పోదాము-రణరంగమునకో

2. కఱ్ఱలు అంబులు-గండ్ర గొడ్డండ్లు
ఈటెలు బాకులు-విచ్చు కత్తులును
పెద్ద ఫిరంగులు-భిండివాలములు
రంపాలు ఇరిసెలు-రహి నొప్ప బట్టి
ఆవేశ పర వశు-లైన సైనికుల
కొవ్విన గుఱ్ఱాల-గొఱ్ఱె పొట్టేళ్ల
వీరుల రొమ్ముల-ఏనుగు తలల
చిదిమి ముక్కలు గాగ-చీల్చు తున్నారో.

3. కారేటి రక్తాన్ని-కలగల్పు జేసి
కడవల బానల-గాబుల నింప
పట్టించి వుంచుతా-పానకంబునకు
తందనా లాడుతూ-తాగుదురు గాని
తలకు బోసు కొనండి-తాన మాడండో.

4. కోట్లాది శవములు-కోయించి నాను
కుప్పలు వేయించి-కుళ్లి పోకుండ
ఎండ బెట్టించాను-కొండల యెత్తు
పీనుగు సుట్టల-పీట లమర్తు
కేరింత లాడుతు-కేకిసలు గొడుతు
బువ్వంపు బంతులు-పొలుపు మీరంగ
తిని తిని మీరెల్ల-త్రేపంగ వచ్చు.

5. కండల ముక్కల-కారుల బట్టి
కుమ్మున బెట్టించి-కొద్దిగా కాచి
కరపచ్చి ముక్కల-కమిలి పోకుండ
కొత్త నెత్తుటబెట్టి-కోరలబట్టి
చెలిమెల రక్తము-చిమ్మికారంగ
పలల ఖండములను-బక్షింత్రు గానో

6. పుర్రెల నెల్లను-పోగు బోయించి
తేరిన నీళ్లలో-తెల్లగా గడిగి
పెట-పెట లాడంగ-పేలాలు వేచి
పొడి పిండిగొట్టించి-బొక్కుదురు గానో

7. కోళ్లాని శవముల-సళ్లు వొలిపించి
నలి పచ్చ రక్తము-నూనెయు గలిపి
గంగాళముల బట్టి-కని సళ్లు బోసి
గట్టి పకోడీల-కరణి వేయించి
భేతాళ గణముకు-బెట్టింతు విందో.

యశోదా వైభవము

(వేదాంతపరిభాషలో మనోరాజ్యము అను సాధనను సూచించును)

1. నాదు ముద్దుల మొలక - నా రామ చిలుక
చిన్నారి పొన్నారి - చిరి పొన్న కాయ
నాదు నోముల పంట - నారాము జంట
పాడరా పాపాయి - ఆడరా తండ్రి-నాదు.

2. అగరు నూనె బెట్టి - అంటేను తలను
పచ్చ కర్పూరంపు - నలుగు బెట్టేను
పన్నీటి కడవల - లాల బోసేను
ముద్దులు గులకరా - ముత్యాల సరమా - నాదు.

3. నీలి మబ్బుల గేరు - నెమిలి రాయుంచ
రంగు రంగుల రుమాల్ - చుంగులు చెక్కి
కలికి తురాయినీ - కమరంగ బెట్టి
గల్లు గల్లున మోగు - గజ్జెలు గడుదు - నా.

4. తేనె పాటలు రేగె - దిక్కులు పాకె
పాల కరుళ్లపై - పరుగులు దీసె

ఈరేడు లోకాలు - వెక్కసమంది
సంతోషమున పొంగి - సొక్కి సోలంగనా.

5. చిన్ని పెదవుల తోటి - చిరు నవ్వు నవ్వి
ఎఱ్ఱ బుగ్గలతోటి - వెలుగార నవ్వి
పాల బుగ్గల తోటి - పకక్కన నవ్వి
చూపరా స్వర్గంపు - చోద్యాల నెల్ల.

౬

1. గొల్ల పిల్లల అల్ల రొద్దురా - పోకిళ్ల పొన్నా
నలుగురి నోట - నాన వద్దురా.

2. గుప్పిటి నిండ - పప్పులు బెట్టేను - ఒప్పుల కుప్పా
తియ్యన్ని - తాయం బెట్టేను.

3. చుంచు దువ్వి - పించెం బెట్టేను - అందాల చుక్క
బిళ్లంగోడు - చేత బెట్టేను - గొల్ల

4. పట్టు కుచ్చుల - పట్టి గట్టేను - ముద్దుల మువ్వ
బుజ్జి బొజ్జకు - గజ్జెలు చుట్టేను - గొల్ల

5. బబ్బ బోసి - జుబ్బా దొడిగేను - బంగారుకొండ
బబ్బో బెట్టి - చిచ్చి గొట్టేను - గొల్ల

౭

రోటి పాట

మధ్యమావతి - త్రిశ్రగతి - ఏక

1. సాధన చతుష్టయపు - సంపత్తి గన్న
అతడే పో సద్గురుడు - అతడే పరశివుడు.

2. వర్ణాశ్రమాచార - వావి దప్పితే
తౌరు మార్గై పోను - ధర్మము లన్ని

3. పల్నాటి రాజులు - పాటి దప్పేరు
మాచర్ల దప్పేను - మారాజు కపుడే.

4. కదుల్లై కత్తులు - వెదుల్లై గదలు
రండెమ్మ మీరంత - దండు బోదాము.

౭

తంధాన పాట

పల్నాటి బిడ్డలకు వాసాలు లేవు
కొండీటి బ్రాహ్మలకు - మీసాలు లేవు
మాచర్ల కోళ్లకు - రోసాలు లేవో - తంధాన.
మాచర్ల దొరలకు - వేషాలు లేవు
ఆజ్ఞాన చేట్లలకు - దోసాలు లేవు
పల్నాటి రెడ్లకు - రోసాలు లేవో - తంధాన.

౮

చిందు పాట

పల్లవి

విడదలో-విడదలో-విడదలో-విడదలో

అనుపల్లవి

అందరూను ఆంధ్రులో - అందరూను ఆర్యులో వి.

1. మాలలకును మాదిగలకు - ఎరుక లేనాదులకును
ఆని మాంధ్రు లైనవారి - కంపరికిని వినుమలో - విసుమల్లో

2. తాగ నీళ్ల బావులూ - తానమాడే చెరువులూ
చాప కూళ్ల సత్రగూలు - సామి వారి పూజలు - విసుమల్లో.

3. ఆంప రెమ్మ పాలు యిచ్చె - అంప రెయ్య బువ్వ బెట్టె
కల్ల బొల్లి భేదములకు - కారణముల తెల్పరో - విసుమల్లో

4. కట్టెలన్ని మట్టి వాయె - కట్టెలోది దేవు డాయె
కట్టె కట్టె నడుమ మనకు - వట్టి భేద మెట్టనో - విసుమల్లో.

5. నీవు నేను నీళ్లు నిప్పు-చెట్టు పుట్ట గట్టు మిట్ట
చేప జెల్ల దేవు డైతె - చెప్ప రాని దెవమురో - వీసుమల్లో.

6. అంట రాని దేవు డంట - అంట వచ్చె దేవు డంట
చదువు కున్న వాళ్ల కంటె - చాక లోళ్లె మేలురో - విసుమల్లో.

7. అందరి నొస్ట పొద్దు బొడిచె - అందరి నొసట పొద్దు గూకె
ఎల్ల వారి కంటె నీవు-ఎక్కు వేల చెప్పరో - విసుమల్లో.

8. నిన్ను గొడితె పాలు గారి నన్ను గొడితె నీళ్లుగారె
గొప్ప కొద్ది రకము లిందు-కలవొ లేవొ తెల్పరో - విసుమల్లో.

9. ముప్పై కోట్ల దేవతలతో-ముచ్చ లైన పుణ్య భూమి
బానిసత్వ మనెడు పాడు-పంట లేల పండెరో - విసుమల్లో.

[వీరమ్మ అనే ఆమె కృష్ణాజిల్లా ఉయ్యూరు కాపురస్తురాలగు గొల్ల మనిషి. ఈమె తన భర్త చింతయ్య అను వానితో సహా గమనము గావించిన కథ నాటకముగ వ్రాయ బడ్డది. ఈ క్రింది పాట లా నాటకములోవి.]

౧౦

పు వ్వు పా ట

(నాగమ్మ అను ఆమె తాను ప్రేమించిన పురుషుడు తనను ప్రేమించనందున తన ప్రేమను వెల్లడించక పువ్వును భావించి మనో భావములను చెప్పుకొనుట.)

1. కొమ్మలలో నక్కి – కమ్మ తావుల నెల్ల
నమ్మి నమ్మిన జల్లు – పువ్వా
రాజులేని యట్టి – రాత్రి రాణించునా
రెక్క లెన్నున్ననూ – పువ్వా.

2. కమ్మ తేనియ నెల్ల – కన్నీటి ధారలై
కాల్వలు గట్టినా – పువ్వా
అంపని సందేశ – అల్లు చాచుటె కాని
ఆశలే చేరునా – పువ్వా.

3. మండు వేసవిలోన – ఎంత వేడిమి గొట్టి
వాడి వత్తైయి పోయి – పువ్వా
జాలి నిద్దుర బోయి – సావాస గానిపై
నక్కనీ కలగనవె – పువ్వా.

4. ఆకులలో అణిగి – నాకులలో మణిగి
నగ్గి మాయము గానె – పువ్వా
పదునుదిలో వెల్లడై – పలచ వనమే కాని
వనమేమి జెప్పవే – పువ్వా.

5. ఇవ్వేళ యింటిలో - యెగిరి పడపడమె గాని
ఇదిని త్తెమా మనకు-పువ్వా
మరు నిమిషమే జూడ-మంటి మీదను రాలి
మలినమై పోతుం దే-పువ్వా.

6. ఈలోక మర్యాద-లిరుకు లన్నీ దాటి
యెగిరి పోయినాకనో-పువ్వా
ఓపిన మట్టుకు - వలపు సంద్రము లోన
ఓల లాడుదు గాని - పువ్వా.

౧౧

మే క పా ట

(వీరమ్మ పేరంటాలు తన గొల్ల బోయుడు అడవికి మందలు గాయ బోగా ఒక మేకను అతని యోగక్షేమము లడుగుట.)

1. పొలము వెంట దిరుగు కుంట-బొల్లి మేక
మా బోయుణ్ణి చూశావం టె-బొలి మేక ?
పొలము లంక తిరుగు తుంటి-బాగ్గ శాలె
నా పోతు వంక జూసు కుంట-బాశాలె.

2. మేక పోతును చూసుకొంటు-బొల్లి మేక
మా మేన మామను జూడలేద-బొలి మేక ?
మేక పోతును చూస్తుం టె-బాగ్గ శాలె
మేతమీదా మతి బోదె-బాశాలె.

3. కొంకి కఱ్ఱ గొంగడి గూడ-బొల్లి మేక
నా సుట్టు కొల్ల గొంటాయె-బొలి మేక

బైరి గడ్డం పల్ల తోక-బాగ్గె శాలె
నా బైసి తీసి వేస్తాయె-బాశాలె.

4. కోరమీసం గీటి తేను-బొల్లి మేక
నా కనుల పండు గౌతాదె-బొలి మేక
కోరకొమ్ము చూస్తేను-బాగ్గెశాలె
నా గుట్టు కోలు పోతాదె-బాశాలె.

5. బ్గారు టంగలు వేస్తాడె-బొల్లి మేక
నా బాగ్యాల రాసి వాడే-బొలి మేక
చిటుకు పొటుకు మాకు తుంటె-బాగ్గెశాలె
నా చింతల్లెల్ల తీరు తాయె-బాశాలె.

6. తేనె పలుకు పలుకుతాడె-బొల్లి మేక
తెలి నవ్వులు చిలుకు తాడె-బొలి మేక
అటిగండ్ల చూపులొంకు-బాగ్గెశాలె
నా కడ గండ్లు బాసి పోనె-బాశాలె.

7. ఎండ కెండి వాన దడిసి-బొల్లి మేక
బల్-జోగి కంటె చాగివాడె-బొలి మేక
ఆకు మేసి అలమునవిలి-బాగ్గెశాలె
రాగి బోగి చాగివాడె-బాశాలె.

8. కల్లా కాడు లేని వాడె-బొల్లి మేక
గొల్లడయినా గొల్ల డమ్మ-బొలి మేక
చిట్టు బుస్సు లెరుగ నట్టి-బాగ్గెశాలె
మేక మెత్తని వాడమ్మ-బాశాలె.

౧౭

సంగీత నాపసాని - తోటపాట

(తిక్కన అను నవలనుండి తీయబడినది)

1. మావి గున్న మీద - మరుగున్న దాగుండి
కూకెను పాడేటి - కోకిలమ్మ.
బుల్లి బుల్లి యిగుళ్లు-గిల్లి నీకు బెట్టి
గొంతు చక్కగ చేతు-నూయ వమ్మ.

2. మల్లె పూరెక్కల - మాటున నక్కుండి
తూ-అని పాడేటి - తుమ్మెదమ్మ
తీయని పూదేనె - తీసి నీకూబోతు
కల రవమున సుతి-గలపవమ్మ

. తోక విప్పు కోని - తాకిట ధిమ్మని
తైతక్క-లాడేటి - నెమిలమ్మ
గురివింద పూసల - కులికంటు జేయిస్తు
అల్లిబిల్లి నాతో - ఆడ నమ్మ.

. అంబర మార్గాన - అల్లల లాడుచు
వుయ్యాల లూగేటి - తీగెసాని
చేతిలో- చెయి బెట్టి-చెట్ట పట్టాల్ బట్టి
తెమ్మెర గాలికి - తిరుగ రమ్మ.
